# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

VC NEWS

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ గురువారం 22 జనవరి 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:03 సంచిక: 256

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





## మున్సిపల్ ఎన్నికలకు జాగృతి దూరం

ఎవరు కోరినా మద్దతు ఇస్తాం

ఫోన్ ట్యాపింగ్ తుదిదశకు

చేరుతుందన్న నమ్మకం లేదు

మీడియాతో జాగృతి అధ్యక్షురాలు కవిత




## మేడారంలో జాతర సందడి

**భారీగా తరలి వస్తున్న భక్త జనం**

**ఘనంగా మండమెలిగె పండగ నిర్వహణ**

**గద్దెల వద్ద పూజులరు ప్రత్యేక పూజలు**

సమ్మక్క పూజారులు మేడారం గుడికి సారల మ్మపూజారులు కన్నెపెల్లి గుడికి వెళ్లి గుడులను పవిత్ర గోదావరి జలంతో శుద్ధి చేశారు. అనంతరం సమ్మక్క పూజారి ఆయన సిద్ధబో యిన నితిన్, సారలమ్మ పూజారి అయిన కాక సారయ్య ఇండ్ల వద్ద డోలు వాయిద్యాల నడుమ మామిడాకు తోరణాలను కట్టారు. అక్కడినుం డి పూజారులు ఆడపడుచులు (ఆడబిడ్డలు) పూజా సామగ్రితో మంగళ హారతులతో ఆయా గుడులకు చేరుకున్నారు.

## మున్సిపల్ ఎన్నికల వేళ



### 47 మంది కమిషనర్ల బదిలీ తక్షణం విధుల్లో చేరాలని ఆదేశం

హైదరాబాద్::మున్సిపల్ ఎన్నికలకు ముందు పలువురు కమిషనర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బదిలీలు చేపట్టింది. ఏకంగా 47 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే విధుల్లో చేరాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. ప్రభుత్వ ఆదేశాలను పాటించకపోతే క్రమశిక్షణా చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది. ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు సొంత జిల్లాల్లో ఉన్నవారిని, అలాగే ఒకే చోట మూడేళ్లు దాటిన వారిని మార్చేసినట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. బదిలీ అయిన వివరాలు ఇలా ఉన్నాయి. సి.వి.ఎన్. రాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), ఆదిలాబాద్ మున్సిపాలిటీ, ఉమా మహేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), ప్రస్తుతం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో సెక్రటరీగా పని చేస్తున్నారు., కె. సమ్మయ్య, సెక్షన్ ఆఫీసర్, సచివాలయం హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. కీర్తి నాగరాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), చొప్పదండి మున్సిపాలిటీకి, టి. మనోహర్, మేనేజర్, రాయికల్ మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా విధులు.ఎ. శ్రీనివాసరావు, ఎంపీడీఓ, ఎదులాపురం మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా విధులు.

ఎం. రామదుర్గ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), హాలియా మున్సిపాలిటీ.నజీబ్, మేనేజర్, భూత్పూర్ మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా (ఓడీ ప్రాతిపదికన).నాగరాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), అమర్చింత మున్సిపాలిటీ.

కె. సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్.

టి. రమేష్, మేనేజర్, బెల్లంపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్

జె. సంపత్, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), ములుగు మున్సిపాలిటీ.

ఎం. రామచంద్రరావు, ఎంపీఓ, కల్లూరు మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్‌గా (ఓడీ ప్రాతిపదికన).ఎం. మునావర్ అలీ, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), తిరుమలగిరి మున్సిపాలిటీ.

జి. రాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), క్యాతనపల్లి మున్సిపాలిటీ.పి. చంద్రశేఖర్ రావు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), కొల్లాపూర్ మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. ఈ ఉత్తర్వులు తక్షనమే అమల్లోకి వచ్చాయి.



## క్రీడా మైదానాల అభివృద్ధికి

# ‘టాటా’ సంసిద్ధత

**మూసీ పునరుజ్జీవంలో భాగస్వామ్యంపై ఆసక్తి**

**సెమీకండక్టర్, ఈవీలలో కొత్త యూనిట్ల ఏర్పాటుపై చర్చ**

**టాటా గ్రూప్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్‌తో సీఎం భేటీ**

**దావోస్ సదస్సుకు ఫాలో అప్ హైదరాబాద్ సదస్సు**

**వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌లో సిఎం రేవంత్ ప్రతిపాదన**

**వివిధ సంస్థలతో చర్చలు..ఎంవోయూలు**

**వేయికోట్ల పెట్టుబడులకు సర్గడ్ సంస్థతో ఎంవోయు**

**హైదరాబాద్‌లో రీసెర్చ్ సంస్థ ఏర్పాటుకు బ్లైజ్ అంగీకారం**

**రష్మీ గ్రూప్ 12500 కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు**




హైదరాబాద్: వరల్డ్ ఎననామిక్ ఫోరం ఫాలోఅప్ సదస్సును ఏటా నిర్వహించాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దావోస్‌లో జరుగుతున్న సదస్సులో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రతి సంవత్సరం జులైలో హైదరాబాద్‌లో దీన్ని నిర్వహించాలని కోరారు. సీఎం ప్రతిపాదనకు గ్లోబల్ బిజినెస్ లీడర్లు, పాలసీ నిర్ణేతలు మద్దతు తెలిపారు. ఇదిలావుంటే వివిధ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయిన సిఎం రేవంత్ పలు రంగాల్లో పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 2026 సదస్సు సందర్భంగా అమెరికాకు చెందిన సర్గడ్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం కీలక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం రేవంత్ రెడ్డితో ఆ సంస్థ సీఈఓ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ముందుకు వచ్చింది. రాబోయే 3 నుంచి 5 సంవత్సరాల్లో రూ.1,000 కోట్ల పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఎమ్ఆర్ఓ కేంద్రాన్ని వరంగల్ లేదా ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. దీంతో రాష్ట్రం..

విమానయాన, ఏరోస్పేస్ రంగాల్లో మరింత బలోపేతమయ్యే అవకాశం ఉంది. అలాగే.. కాలిఫోర్నియా కేంద్రంగా ఉన్న బ్లైజ్ కంపెనీతో మరో ఎంవోయూ కుదిరింది. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై సీఎం రేవంత్ రెడ్డితో సీఈఓ దినాకర్ మునగాలా సమావేశమయ్యారు. హెల్త్‌కేర్, మాన్యుఫ్యాక్చరింగ్, ఎఐ ఎనర్జీ రంగాల్లో పైలట్ ప్రాజెక్టులపై చర్చలు జరిగాయి. తక్కువ విద్యుత్ వినియోగంతో ఎఐహార్డ్‌వేర్, ఫుల్-స్టాక్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో బ్లైజ్ సంస్థ అగ్రగామి.

ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్‌లో రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ సెంటర్ విస్తరణకు బ్లైజ్ నిర్ణయం తీసుకుంది. ఈ ఒప్పందంతో తెలంగాణలో ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, ఎఐ రంగాలకు ఊపిరి లభించనుంది. తెలంగాణను ఎఐ డేటా సెంటర్ హబ్‌గా మార్చడమే లక్ష్యమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణలో వైద్యవిద్యకు పెద్దపీట

**అన్ని వర్గాల సంక్షేమమే మా లక్ష్యం**

**డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క**

జగిత్యాల: తెలంగాణలో విద్య, వైద్యం, అన్ని వర్గాల సంక్షేమంతోపాటు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలో బుధవారం రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనం, రూ.10 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం, రూ.17 కోట్లతో వాటర్ ప్లాంటు నిర్మాణం, రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ‘జిల్లాలో ఇంటిగ్రేటెడ్ మోడల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయించాం. ఒకే ప్రాంగణంలో విద్య, ఆటలు, హాస్టల్, ల్యాబ్స్, డైనింగ్, క్రీడలు అన్నీ ఉండేలా ప్రణాళిక రూపొందించాం. పేద కుటుంబాల పిల్లలకు మంచి అవకాశాలు ఇస్తే వారు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని మేం నమ్ముతున్నాం.




## అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం విఫలం

**కూటమి పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి**

**వైకాపా ఉండగా రోజుకో బటన్ నొక్కే వాడిని**

**ఇక ఏడాదిన్నర తరవాత పాదయాత్రతో ప్రజల్లో ఉంటా**

**ఎప్పుడు ఎన్నికలు జరిగినా కూటమికి పరాభవం తప్పదు**

**ఏలూరు నియోజకవర్గ కేడర్‌తో భేటీలో జగన్ వెల్లడి**

చంద్రబాబు మాదిరిగా అబద్దాలు చెప్పడం, మోసాలు చేసే వారు ఉండరని అంతా గుర్తించారు. మరోవైపు వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. గవర్నమెంటు స్కూల్స్ పూర్తిగా కళ తప్పాయి. మన హయాంలో గవర్నమెంటు స్కూల్స్, ప్రైవేటు పాఠశాలతో పోటీ పడే స్థితి ఉంటే.. ఇప్పుడు అంతా రివర్స్ అయింది. నాడు మన హయాంలో గవర్నమెంట్ స్కూల్లో దాదాపు 43 లక్షల మంది పిల్లలు చదివితే, ఈరోజు కేవలం 33 లక్షల మంది మాత్రమే చదువుతున్నారు.

## ఐరోపా దేశాల తీరుపై ట్రంప్ అసహనం




**అమెరికాలో ఆర్థికంగా ఎంతో అభివృద్ధి సాధించాం**

**గ్రీస్ లాండ్‌పై వెనకడుగు లేదన్న ట్రంప్**

## మున్సిపల్ ఎననికలకు మేం సిద్ధం




**స్థానిక సమస్యల ఆధారంగానే ప్రజల తీర్పు**

**కాంగ్రెస్‌కు ఓటేస్తే జిల్లాలు ఎత్తేయడం ఖాయం**

**మీడియాతో బిఆర్ఎస్ నేత కెటిఆర్**

తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికల్లో 40 శాతం సర్పంచులను గెలిచామని.. మున్సిపల్ ఎన్నికల్లో కూడా మెజారిటీ సీట్లు గెలుస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత జీహెచ్ఎంసీ ఎన్నికలు జరుగుతాయి. జిల్లా పరిషత్ ఎన్నికలు పెట్టే అలోచనలో ప్రభుత్వం లేదు. జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత అసెంబ్లీ ఎన్నికలేనన్నారు.

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

# అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం విఫలం

అమరావతి:వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రపై కీలక ప్రకటన చేశారు. ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర మొదలుపెడతానని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. అలా దాదాపు ఏడాదిన్నరపాటు ప్రజల్లోనే ఉంటానని చెప్పుకొచ్చారు. కూటమి పాలన ఏంటో ప్రజలకు పూర్తిగా అర్థమైంది. ప్రజలందరూ వైఎస్సార్‌సీపీ వైపే చూస్తున్నారు. కేడర్ అంతా.. తప్పనిసరిగా ప్రజల్లో ఉండాలని పిలుపునిచ్చారు. ఏలూరుతోనే పాదయాత్ర మొదలవుతుందని అన్నారు. ఏలూరు నియోజకవర్గ కేడర్‌తో తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. ఈ సమావేశానికి జయ ప్రకాశ్, కారుమూరి సునీల్, కార్యకర్తలు హాజరయ్యారు. నియోజకవర్గంలోని సమస్యలు తెలుసుకోవడంతో పాటు తాజా రాజకీయ పరిణామాలపై ఆయన చర్చించి కేడర్‌కు దిశానిర్దేశర చేశారు.ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ..'కూటమి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. ఏ ఒక్క వర్గానికి ఏ మేలు చేయని ప్రభుత్వం ఇది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు తోడుగా వైఎస్సార్‌సీపీ ఉంటుంది. విద్యార్థులు, రైతులు, యువత, అక్కచె÷-లెమ్మలు ఏ వర్గానికి కష్టం వచ్చినా నిలబడుతున్నాం. జెండా పట్టుకుని వారి తరపున పోరాడుతున్నాం. ఇదే స్ఫూర్తి ఇక ముందు కూడా కొనసాగించాలి. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ప్రతి ఇంట్లో ఇప్పుడు అదే చర్చ జరుగుతోంది. జగన్ ఉంటే, ఎలా మేలు జరిగేదన్నది ఆలోచిస్తున్నారు. ప్రభుత్వానికి మిగిలింది ఇంకా మూడేళ్లు మాత్రమే. ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర మొదలుపెడతాను. అలా దాదాపు ఏడాదిన్నరపాటు ప్రజల్లోనే ఉంటానని అన్నారు. ఇక ప్రతి వారం ఒక్కో నియోజకవర్గ కార్యకర్తలతో భేటీ అవుతాను. అందులో ఏడాదిన్నర తర్వాత నా పాదయాత్ర మొదలుపెడతాను. దాదాపు ఏడాదిన్నర పాటు నేను ప్రజల్లోనే, ప్రజలతోనే ఉంటాను. ఈరోజు పరిపాలన చాలా అన్యాయంగా జరుగుతోంది. రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఎక్కడైనా, ఎవరినైనా, ఏమైనా చేయొచ్చు అన్న కండకావరంతో వ్యవహరిస్తున్నారు. చంద్రబాబు పాలనంతా



అబద్దాలు మోసాలే.. ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధిస్తున్నారు. పోలీస్ వ్యవస్థను కూడా దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారు. అందుకే ప్రభుత్వంపై చాలా వ్యతిరేకత వచ్చిందన్నారు. జగన్ ఉన్నప్పుడే బాగుండేది, ఆయన ప్రతి నెలా బటన్ నొక్కేవాడు. చెప్పింది చేసే వాడు. మాట నిలబెట్టుకునేవాడు. అన్నీ ఇచ్చేవాడు అని ప్రజలంతా, ప్రతి ఇంట్లో అనుకుంటున్నారు. మన ప్రభుత్వ హయాంలో రెండేళ్లు కోవిడ్ కష్టాలున్నా ప్రజలను ఇబ్బందిపెట్టలేదు. ఏ ఒక్క పథకం ఆపలేదు. ప్రజలకు చెప్పింది ప్రతిదీ చేసి చూపాం. మాట నిలబెట్టుకున్నాం. ప్రజలంతా అన్ని వాస్తవాలు గుర్తించారు. చంద్రబాబు మాదిరిగా అబద్దాలు చెప్పడం, మోసాలు చేసే వారు ఉండరని అంతా గుర్తించారు. మరోవైపు వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. గవర్నమెంటు స్కూల్స్ పూర్తిగా కళ తప్పాయి. మన హయాంలో గవర్నమెంటు స్కూల్స్, ప్రైవేటు పాఠశాలతో పోటీ పడే స్థితి ఉంటే.. ఇప్పుడు అంతా రివర్స్ అయింది. నాడు మన హయాంలో గవర్నమెంట్ స్కూల్లో దాదాపు 43 లక్షల మంది పిల్లలు చదివితే, ఈరోజు కేవలం 33 లక్షల మంది మాత్రమే చదువుతున్నారు. ఇక, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎనిమిది క్వార్టర్లు పెండింగ్‌లో పెట్టారు. రూ.5600 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.700 కోట్లు ఇచ్చారు. వసతి దీవెన కింద రూ.2200 కోట్లు బకాయి పెట్టారు. ఆరోగ్య శ్రీ కనుమరుగు చేశారు. 108, 104 సర్వీసులు నిర్వీర్యం చేశారు. కోవిడ్ టైమ్‌లో కూడా అన్ని సదుపాయాలతో మనం కొత్త వాహనాలు ప్రవేశపెడితే.. వాటిని ఇవాళ పడకేయించారు. ఇప్పుడు టీడీపీకి, డాక్టర్ల వింగ్‌కు చెందిన వారికి సర్వీసులు అప్పగించారు. ఇప్పుడు ఆ సర్వీసుల కోసం ఫోన్ చేస్తే, మూడు గంటలైనా రావడం లేదన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పేరుతో పెద్ద కుంభకోణానికి తెరతీశారు. మన ప్రభుత్వ హయాంలో ఒకేసారి 17 మెడికల్ కాలేజీల పనులు మొదలుపెట్టాం. పూర్తైన 10 మెడికల్ కాలేజీలను ఈ ప్రభుత్వం అచ్చంగా ప్రైవేటీకరిస్తోంది. అంతే కాకుండా ఆ మెడికల్ కాలేజీల్లో రెండేళ్ల పాటు ప్రభుత్వమే జీతాలు చెల్లిస్తుందట. ఒక మెడికల్ కాలేజీలో జీతాలకు ఏటా రూ.60 కోట్లు కావాలి. అలా రెండేళ్లకు రూ.120 కోట్లు ఖర్చవుతాయి. ఈ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటు వారికి ఇవ్వడమే కాకుండా, రెండేళ్ల పాటు జీతం కూడా చెల్లిస్తారట. అంటే కాలేజీ ప్రభుత్వానిది. అలాగే ప్రభుత్వ స్టాఫ్. ఇంకా నిర్వహణ ఖర్చు ప్రభుత్వానిది. కానీ, లాభాలు మాత్రం ప్రైవేటువారికి వెళ్తాయి. ఇలాంటి స్కామ్‌కు పాల్పడిన వారిని, మేము రాగానే రెండు నెలల్లోనే చర్య తీసుకుంటామనగానే.. ఆ కాలేజీలు తీసుకోవడానికి ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. వ్యవసాయ రంగాన్ని కూడా నాశనం చేశారు. చివరకు ఎరువులు కూడా బ్లాక్‌లో కొనాల్సి వస్తోంది. అత్యంత కీలకమైన విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలు పూర్తిగా నాశనం కాగా, తాజాగా నాలుగో వ్యవస్థ శాంతి భద్రతలను కూడా నాశనం చేశారు. రాష్ట్రంలో ఎవరికీ భద్రత లేకుండా పోయింది. ఎక్కడా పోలీసింగ్ వ్యవస్థ కనిపించడం లేదు. ఇంకా మొత్తం ప్రైవేటీకరణ.. అదే అనుకుంటే చివరకు సీఎం పదవిని కూడా ప్రైవేటుకు ఇవ్వొచ్చు కదా?. అన్నింటా విఫలమైన ప్రభుత్వం.. ప్రశ్నించే గొంతు నొక్కుతోంది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, కేసులతో వేధిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వైఎస్సార్‌సీపీ ప్రజలకు తోడుగా నిలబడుతోంది. విద్యార్థులు, యువత, రైతులు, అక్క చె÷-లెమ్మలు.. ఎవరికి ఏ కష్టం వచ్చినా, వారందరి తరపున జెండా పట్టుకుని నిలబడుతున్నాం. గట్టిగా పోరాడుతున్నాం. ఇదే స్ఫూర్తి ఇక ముందు కూడా కొనసాగాలి. ఆ దిశలో మీరంతా కలిసికట్టుగా పని చేయాలి' అని అన్నారు.

# రాజకీయ ప్రయోగశాలగా సింగరేణి



న్యూఢిల్లీ,: సింగరేణిని రాజకీయ ప్రయోగశాలగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ విధ్వంసం చేస్తున్నాయన్ని ÷ర్ అయ్యారు. నైనీ కోలి విషయంలో కేంద్రం సహకారం అందిస్తోందన్నారు. ఢిల్లీలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ 'సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశారు. బీఆర్ఎస్ ఎలా పనిచేసిందో కాంగ్రెస్ అలానే పనిచేస్తుందన్నారు. దేశ బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కీలకపాత్ర పోషిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అయితే, తెలంగాణ వచ్చాక సింగరేణికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. సింగరేణి విషయంలో వివాదం నెలకొన్న నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశాయని ఆరోపించారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ వెళ్తోందని విమర్శించారు. సింగరేణి రాజకీయ ప్రయోగశాలగా మారిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో అనేక రకాల అక్రమాలు జరిగాయి. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు విద్యుత్ కోసం తెలంగాణకు నైనీ కోల్ బ్లాక్ కేటాయించారు. దానికి కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలున్నాయి. గతంలో నైనీ కోల్ బ్లాక్ టెండర్ల ప్రక్రియలో సీఎం జోక్యం చేసుకొని రద్దు చేశారు. సింగరేణి మైనింగ్‌కు ముందుకొస్తే బీఆర్ఎస్ ప్రైవేటు సంస్థకు కట్టబెట్టిందన్నారు. బొగ్గు గనుల కొరత ఉందని తెలిసి ప్రైవేటు వ్యక్తులకు ఎలా ఇస్తారని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. సింగరేణి, నైనీ కోల్ బ్లాక్ అక్రమాలపై చర్చ జరగాలని, సీబీఐ దర్యాప్తునకు రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఒడిశాలో బీజేపీ వచ్చాక అక్కడి ప్రభుత్వంతో అనుమతులపై చర్చించాను. నైనీ బొగ్గు గనులకు చివరి పర్మిషన్ వచ్చాక పనులు ఎందుకు ఆలస్యం చేశారు? బీఆర్ఎస్ హయాంలోనూ అనేక అక్రమాలు జరిగాయి. ఆరోజు కొందరు వ్యక్తులకు లాభంగా చేకూరేలా వ్యవహరించారు. సింగరేణి అక్రమాలపై సీబీఐదర్యాప్తు జరగాలి. రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుంది. సింగరేణి మైనింగ్కు ముందుకు వస్తే, చెయ్యలేమని ప్రైవేట్ కు కట్టబెట్టారు. సంస్థని బెదిరించి లేఖ రాయించారు. ఈ వివాదంలోకి నన్ను కూడా లాగుతున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసింది.. సింగరేణి భవిష్యత్తు ప్రమాదకరంగా మార్చారు. సంస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని అన్నారు. కలో ఇండియాలో విలీనంపై మాట్లాడుతూ పరిశీలిస్తున్నామని అన్నారు. మెట్రో రెండో దశ తదితర అంవాలపైనా ఆయన తన అభిప్రాయాలు వెల్లడించారు. అందుకే సిఎంకు లేఖరాశానని అన్నారు. ?

# ప్రైవేటు బస్సు దగ్ధం.. ముగ్గురి మృతి
## మంటల్లో కాలిపోతున్న బస్సు, లారీ



నంద్యాల : అర్ధరాత్రి సమయం.. ప్రయాణికులతో వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సు టైరు పేలడంతో అదుపుతప్పింది.. డివైడర్? మీదుగా దూసుకెళ్లి రోడ్డు అవతలివైపు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొని దగ్ధమైంది.. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నెల్లూరు నుంచి 36 మంది ప్రయాణికులతో హైదరాబాద్?కు వెళ్తున్న ఓ ఏఆర్?బీసీవీఆర్? ప్రైవేటు ట్రావెల్స్? బస్సు బుధవారం అర్ధరాత్రి 2 గంటలు దాటాక నంద్యాల జిల్లా శిరివెళ్ల మండలం శిరివెళ్లమెట్ట వద్ద ప్రమాదానికి గురైంది. టైరు పేలడంతో అదుపుతప్పి డివైడర్? దాటి ఎదురుగా వస్తున్న కంటైనర్? లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్?తో పాటు లారీ డ్రైవర్, క్లీనర్? మృతిచెందారు. ప్రమాదం జరిగిన తర్వాత బస్సుకు మంటలు వ్యాపించారు. ఆ దారిన వెళ్తున్న డీసీఎం డ్రైవర్? వాహనాన్ని ఆపి బస్సు అద్దాలను పగులగొట్టడంతో ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డారు. కిటికీల్లోంచి దూకేయడంతో పదిమందికిపైగా ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. మంటలు విస్తరించడంతో లారీ కూడా కాలిపోయింది. బస్సు డ్రైవరుతో పాటు లారీ చోదకుడు, క్లీనర్? మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా కాలిపోయాయి. ప్రయాణికుల లగేజీ మొత్తం బూడిదైంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను నంద్యాల సర్వజన ఆసుపత్రికి తరలించారు.

# మున్సిపల్ ఎన్నికలకు జాగృతి దూరం

హైదరాబాద్: జాగృతి ఇంకా పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా మారలేదని.. అందుకే ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత స్పష్టం చేశారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలపై కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమకారుడు ముచ్చర్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కవిత మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎవరు మద్దతు కోరినా ఇస్తామని కవిత తెలిపారు. అవసరమైన చోట తనతో పాటు జాగృతి నేతలు ప్రచారం చేస్తారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసు తుదిదశకు చేరుతుందనే నమ్మకం తనకు లేదన్నారు. తనలాంటి బాధితులకు న్యాయం జరిగే అవకాశం లేదని చెప్పారు. కావాలనే హరీశ్‌రావుకు సిట్ నోటీసులు ఇచ్చి డైవర్షన్ చేస్తున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. గుంపు మేస్త్రీ, గుంట నక్క కలిసే ఉన్నారంటూ విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో డ్రామా మొదలుపెట్టారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలోనే ఎందుకు విచారణ చేపట్టారని ఆమె ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఇప్పట్లో తుది దశకు చేరుతుందని తాను అనుకోవడంలేదని ఆమె చెప్పారు. విచారణ వల్ల తనలాంటి బాధితులకు న్యాయం జరుగుతుందని భావించటంలేదని కవిత అన్నారు. పొలిటికల్ పవర్ బలహీన వర్గాలకు వచ్చినప్పుడే ఆ సమాజం బాగుపడుతుందన్నారు. చాలామంది ఎన్నికల్లో పోటీచేస్తామని అడుగుతున్నారని.. కానీ జాగృతి పూర్తిస్థాయి రాజకీయ పార్టీ కాలేదని వెల్లడించారు. యువత, మహిళలు ఎక్కడ పోటీచేసినా జాగృతి మద్దతిస్తుందని ఆమె స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు బీసీలను మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం వాటా ఇవ్వకుండానే ప్రభుత్వం ఎన్నికలకు వెళుతోందని విమర్శించారు. జిల్లాల పునర్విభజన ఎప్పుడు జరిగినా సికింద్రాబాద్‌ను జిల్లా చేయాల్సిందేనని కవిత డిమాండ్ చేశారు. పీవీ.నరసింహారావు పేరు ఏదో ఒక జిల్లాకు పెట్టాలని కూడా కవిత కోరారు.కొత్త జిల్లాల ఏర్పాటుతో ఉద్యోగులు, యువతకు నష్టం జరిగిందని కవిత విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఐదు శాతం ఓపెన్ కోటాను నాన్ లోకల్‌గా మార్చడంతో రాష్ట్ర యువతకు నష్టం జరుగుతోందని తెలిపారు. జాగృతి తరఫున అధ్యయనం చేస్తున్నామని.. జిల్లాల పునర్విభజన కమిషన్ ఏర్పాటు చేస్తే నివేదిక ఇస్తామని తెలిపారు. కొత్త పార్టీ ఏర్పాటు కసరత్తు వేగంగా జరుగుతోందని.. జీహెచ్ఎంసీ ఎన్నికల నాటికి ప్రక్రియ పూర్తవుతుందో లేదో చూడాలని కవిత అన్నారు. ఎన్నికల కమిషన్ వద్ద కూడా అడ్డంకులు సృష్టించే అవకాశం లేకపోలేదని తెలిపారు. పార్టీకి ఇంకా ఏ పేరు అనుకోలేదని.. తెలంగాణ రాష్ట్ర జాగృతి సమితి అని కొందరు సూచించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ అంశానికి కూడా న్యాయం చేస్తారన్న నమ్మకం తనకు లేదని అన్నారు. నైని బొగ్గు గని అంశం కంటే సింగరేణికి కొత్త బొగ్గు గనులు వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ విధానం ఎప్పటి నుంచో ఉందని.. కాంగ్రెస్ వచ్చిన తర్వాత దాన్ని ప్రధాన నిబంధనగా పెట్టారని.. కొంత మందికి మాత్రమే సెలెక్టివ్‌గా ఇస్తున్నారని తెలిపారు. విచారణ చేయించాల్సిన కాంగ్రెస్ నేతలు లేఖ రాయాలని కోరడం విడ్డూరంగా ఉందని అన్నారు. జాగృతి అధికారంలోకి వచ్చిన తర్వాత.. 2014 నుంచి సమగ్ర విచారణ చేస్తామని తెలిపారు.గతంలో సర్పంచ్‌లను కలవని వారు ఇప్పుడు వారితో కలిసి ఫోటోలు దిగుతున్నారని.. ఇది సంతోషించదగ్గ విషయమన్నారు . దాంతో సామాజిక తెలంగాణ వైపు కొంత మేర అడుగులు పడుతున్నాయని చెప్పుకొచ్చారు. కేసీఆర్‌కు నోటీసులు ఇస్తారన్న అంశం గురించి తనకు తెలీదని, తాను ఇప్పుడు బీఆర్ఎస్‌లో లేనని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ 300 డివిజన్ల ప్రతిపాదన బీఆర్ఎస్ హయాంలోనిదే అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రతిపాదనను కొనసాగిస్తోందన్నారు. జాగృతి జనంబాట ముగింపు మార్చి పదో తేదీన అనుకుంటున్నామని.. ఆ తర్వాత బీఆర్ఎస్, కాంగ్రెస్ మంత్రుల అవినీతిపై ర్యాంకులు ప్రకటిస్తామని కవిత పేర్కొన్నారు.'నా టా÷-గ్గ÷ట్ హరీశ్ రావు, ఇంకా పెద్ద టా÷-గ్గ÷ట్ కూడా ఉంది. కేటీఆర్‌ను కూడా విమర్శించాను. బలమైన రాజకీయ భవిష్యత్ కోసం పటిష్ట ఎజెండా సిద్ధం చేసుకుంటున్నాను, ఈ దశలో నాకు నేనుగా ఎవరితోనూ మాట్లాడను. రాజకీయ కన్‌స్టలెన్సీలు ఎవరినీ నేను సంప్రదించలేదు, నన్ను సంప్రదించిన కొంత మందితో మాట్లాడాను' అని కల్వకుంట్ల కవిత వెల్లడించారు.

తెలంగాణ ఉద్యమకారులు ముచ్చర్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా తెలంగాణ జాగృతి కార్యాలయంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత..

ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఉద్యమకారులను పట్టించుకోలేదని విమర్శించారు. ట్యాంక్‌బండ్ మీద ఆంధ్రావారి విగ్రహాలు తప్ప తెలంగాణ మహనీయులవి లేవని.. వాళ్ల విగ్రహాలు తొలగించాలని తాము అనటం లేదని.. అవసరం వస్తే తప్పదంటూ వ్యాఖ్యానించారామె. అమరజ్యోతిపై అవినీతి మరకలు పడ్డాయని, అందుకే దాన్ని ఓపెన్ చేయడంలేదని కవిత అన్నారు.ట్యాంక్‌బండ్‌పై తెలంగాణ ఉద్యమకారుల విగ్రహాలు ఉండాలన్నారు. ముచ్చర్ల సత్యనారాయణ విగ్రహం అక్కడ పెట్టాలని కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఐదు శాతం ఓపెన్ కోటాను నాన్ లోకల్ గా మార్చడంతో రాష్ట్ర యువతకు నష్టం జరుగుతోందన్నారు. జాగృతి తరఫున అధ్యయనం చేస్తున్నాం, జిల్లాల పునర్విభజన కమిషన్ ఏర్పాటు చేస్తే నివేదిక ఇస్తామన్నారు. కొత్త పార్టీ ఏర్పాటు కసరత్తు వేగంగా జరుగుతోందని.. జీహెచ్ఎంసీ ఎన్నికల నాటికి ప్రక్రియ పూర్తవుతుందో లేదో చూడాలన్నారు.

# మేడారంలో జాతర సందడి



ములుగు: మేడారం సమ్మక్క సారలమ్మ దేవతల మండ మెలిగే పండుగను పూజారులు - అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారంఉదయాన్నే మేడారం సమ్మక్క దేవత పూజరులు సిద్దబోయిన, కొక్కెర, మ్లలెల, వంశీయులు, నె రాలమ్మ పూజారులు కాక వంశీయులు వారి వారి ఇళ్లను శుభ్రం చేసుకున్నారు. అనంతరం పిల్లాపాపలతో సహా పవిత్ర స్నానాలు చేశారు. సమ్మక్క పూజారులు మేడారం గుడికి సారల మ్మపూజారులు కన్నెపెల్లి గుడికి వెళ్లి గుడులను పవిత్ర గోదావరి జలంతో శు ద్ధి చేశారు. అనంతరం సమ్మక్క పూజారి ఆయన సిద్ధబో యిన నితిన్, సారలమ్మ పూజారి అయిన కాక సారయ్య ఇండ్ల వద్ద డోలు వాయిద్యాల నడుమ మామిడాకు తోరణాలను కట్టారు. అక్కడినుం డి పూజారులు ఆడపడుచులు (ఆడబిడ్డలు) పూజా సామగ్రితో మంగళ హారతులతో ఆయా గుడులకు చేరుకున్నారు. ఆడబిడ్డలు అడవి నుంచి తెచ్చిన పుట్ట మన్నుతో గుడులను అలికి ముగ్గులు వేశారు. అనంతరం పూజారులు డోలు వాయిద్యాల నడుమ బొడ్రాయి, ముత్యా లమ్మ, భూలక్ష్మి, మహాలక్ష్మి లకు నూతన వస్త్రా లు పెట్టి పసుపు కుంకుమ పెట్టి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. అక్కడ నుంచి నేరుగా ఆలయం ముందు బురికా స్తంభాలతో తోరణా నికి చీడపీడలు రాకుండా కోడిపిల్ల, సొరకాయ, మిరపకాయ, మామిడి, వేప మండలు కట్టి తోరణం కట్టారు. అనంతరం గ్రామ పొలిమే రలల్లో బూరిక చెట్లతో తోరణాలు కట్టారు. సాయంత్రం డోలు వాయిద్యాల నడుమ గద్దెల వద్దకు చేరుకొని రహస్య పూజలు చేశారు. దీంతో మహాజాతరకు అంతా సిద్ధమ ని పూజారులు తెలిపారు. ఇదిలావుంటే గత వారం రోజులుగా భక్తుల పెద్ద ఎత్తున పోటెత్తారు. భారీగా తరలి వస్తున్నారు. దీంతో పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

# హైదరాబాద్‌లో తొలి స్విస్ మాల్

**దావోస్ వేదికగా సిఎం రేవంత్ రెడ్డితో అవగాహన**

దావోస్: ప్రపంచ ఆర్థిక వేదిక దావోస్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, స్విట్జర్లాండ్‌లోని వాడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి క్రిస్టెల్ లూసియర్ బ్రోడార్‌తో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో భారత్-స్విట్జర్లాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య సహకార పెంపుపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైజింగ్-2047 విజన్‌ను స్విస్ ప్రతినిధులకు వివరించారు. హైదరాబాద్‌లో ప్రపంచంలోనే తొలిసారి 'స్విస్ మాల్' ఏర్పాటు చేయాలనే ఆలోచనను ముఖ్యమంత్రి ప్రతిపాదించగా, స్విస్ బృందం వెంటనే సానుకూలంగా స్పందించింది. ఇద్దరు ముఖ్యమంత్రులు ఫుట్‌బాల్ ఆటగాళ్లే కావడంతో, క్రీడల రంగంలో భాగస్వామ్యంపై కూడా విస్తృతంగా చర్చించారు. క్రీడా శిక్షణ, మౌలిక వసతుల అభివృద్ధిలో కలిసి పనిచేయవచ్చని అభిప్రాయపడ్డారు. సంస్కృతి, విద్య, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ రంగాల్లో.. ముఖ్యంగా హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, క్రీడల విభాగాల్లో.. పరస్పర సహకారానికి అవకాశాలపై లీడర్లు అభిప్రాయాలు పంచుకున్నారు. రిటైల్ , లైఫ్ సైన్సెస్‌లో రంగాల్లో అవకాశాలపై చర్చించారు. మహిళా సాధికారతకు సంబంధించి స్వయం సహాయక సంఘాల కార్యక్రమాలపై స్విస్ బృందం ఆసక్తి కనబరిచింది. సహకార అంశాలు పరిశీలించేందుకు త్వరలోనే స్విట్జర్లాండ్ బృందం హైదరాబాద్‌కు వస్తుందని వాడ్ రాష్ట్ర పరిశ్రమలు, ఆర్థిక శాఖ మంత్రి ఇసబెల్ మోరెట్ తెలిపారు.

# టిడిపి నేత బంగారయ్య హత్య కేసు

**12మందిని అరెస్ట్ చేసిన పోలీసులు**

కాకినాడ: కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామంలో జరిగిన తెలుగుదేశం పార్టీ నేత బంగారయ్య హత్య కేసులో ఏపీ పోలీసులు వేగంగా స్పందించారు. రాజకీయ కక్షల నేపథ్యంలో జరిగిన ఈ దారుణ హత్యకు సంబంధించి 12 మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ హత్యకు పాత కక్షలే ప్రధాన కారణమని వెల్లడించారు. ఈ నెల 16న రాత్రి నిందితులు ముందస్తు పథకం ప్రకారం మాటువేసి కత్తులు, రాడ్లతో టీడీపీ నేతలపై దాడికి తెగబడ్డారని తెలిపారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బంగారయ్య.. ప్రాణాలు కోల్పోయారని చెప్పుకొచ్చారు. అరెస్ట్ అయిన 12 మంది నిందితులు అధికారికంగా వైసీపీకి చెందిన నేతలుగా గుర్తించారు. ప్రధాన నిందితుడైన కోటనందూరు మండలం వైసీపీ మండల అధ్యక్షుడు చింతకాయల చినబాబు ఈ హత్యలో ప్రధాన సూత్రధారిగా ఉన్నారని పోలీసులు నిర్ధారించారు. మిగిలిన 11 మంది కూడా స్థానిక వైసీపీ కార్యకర్తలు, నాయకులని పోలీసులు తెలిపారు.సాధారణంగా నిందితులను వాహనాల్లో తరలించే పోలీసులు.. ఈ కేసులో మాత్రం భిన్నంగా వ్యవహరించారు. నిందితులందరినీ తుని పట్టణంలోని ప్రధాన రహదారిపై పోలీసులు నడిపించారు. ప్రజలందరూ చూస్తుండగా నిందితులను రోడ్డుపై నడిపించుకుంటూ తీసుకెళ్లడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# సభకు రాకుండా జీతాలు తీసుకుంటే ఎలా

లక్నో: శాసనసభకు ఒక్క రోజు కూడా హాజరు కాకుండా కొందరు ఎమ్మెల్యేలు జీతభత్యాలు తీసుకుంటున్నారని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. నో వర్క్.. నో పే' అనే విధానం చట్టసభల్లోనూ రావాలని ఆయన అన్నారు. దానికి అనుగుణంగా చట్టం చేయాలని.. దానికి సభాపతుల సదస్సులో తీర్మానం చేయాలని ఆయన ప్రతిపాదించారు. ఆయా విభాగాల్లో ఉద్యోగులు విధులకు హాజరు కాకపోతే.. సంబంధిత అధికారులు క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం సహా వారి వేతనాలు నిలిపి వేస్తున్నారన్నారు. మరి తాము ఎన్నుకున్న ఎమ్మెల్యేలు సభకు రానప్పుడు ఎందుకు చర్యలు తీసుకోరని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అయ్యన్న తెలిపారు. ఇలాంటి అనైతిక ప్రవర్తనను ఎలా సమర్థించగలుగుతామని ప్రశ్నించారు. ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లక్నోలో నిర్వహించిన వివిధ రాష్ట్రాల శాసనసభాపతుల సదస్సులో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ప్రజల పట్ల శాసనవ్యవస్థ జవాబుదారీతనం అనే అంశంపై అయ్యన్న మాట్లాడారు. కొందరు ఎమ్మెల్యేలు ఒక్క చర్చలోనూ పాల్గొనలేదు. సభకు రాకుండా జీతాలు తీసుకుంటున్నారు. అలాంటి వారిని చూస్తుంటే వేదన కలుగుతోంది. అనైతిక ప్రవర్తనతో ప్రజల దృష్టిలో చులకన కాకుండా ఉంటారా?ఇలాంటి సభ్యుల వ్యవహారశైలిని నిషేధించే నిబంధనలేవీ లేవు. చట్టసవరణ చేసి సభకు రాని సభ్యులకు 'నో వర్క్-నో పే' నిబంధన అమలు చేయాలి. అలాంటి వారిని రీకాల్ చేసేలా ప్రజలకు హక్కు కల్పించాలని అయ్యన్నపాత్రుడు సూచించారు. 2024 ఎన్నికల తర్వాత అసెంబ్లీకి ఒక్కరోజు కూడా రానివారు ఉన్నారని.. కనీసం సభలో జరిగే ప్రశ్నోత్తరాలు, చర్చల్లోనూ పాల్గొనడం లేదని ఏపీ స్పీకర్ పేర్కొన్నారు. దీనివల్ల తమను ఎన్నుకున్న ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ఇలా సభకు హాజరు కాకపోవడం వలన ప్రజల దృష్టిలో సభ్యులు చులకనవుతున్నారని చెప్పుకొచ్చారు. సభకు హాజరు కాకుండానే వారు వేతనాలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సమస్య పరిష్కారంగా.. 'నో వర్క్.. నోపే' విధానానికి అనుగుణంగా చట్టం చేయాలని.. అఖిల భారత సభాపతుల సదస్సులో తీర్మానం చేయాలని కోరారు. సభకు రానివారిని రీకాల్ చేసే హక్కు ప్రజలకు కల్పించేలా చట్టం చేయాలని ఏపీ స్పీకర్ ప్రతిపాదించారు.

# కుక్కల గురించి కాదు...

**భర్తలను చంపుతున్న వారి సంగతేంటి రేణూదేశాయ్‌కు విహెచ్ చురకలు**

హైదరాబాద్: రేణు దేశాయ్.. అమల లాంటి వాళ్ళు కుక్కలను చంపొద్దని అంటున్నారని.. మూగ జీవుల గురించి బాగానే మాట్లాడుతున్నారు.. భర్తలను చంపుతున్న భార్యల సంఖ్య పెరుగుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత హనుమంతరావు అన్నారు. ఒకప్పుడు భర్త కోసం సతిసావిత్రి యముడితో పోరాడింది.. నేడు భర్తలను భార్య.. భార్యలను భర్తలు చంపుకునేది పెరిగిందన్నారు. ఇలా చేస్తుకుంటూపోతే పిల్లల సంగతి ఏంటి..? అని ప్రశ్నించారు. తాజాగా బుధవారం మీడియాతో మాట్లాడిన వీహెచ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ అంశాలపై విద్యావంతులు.. మేధావులు ఆలోచించాలని సూచించారు. ఈ తరహా హత్యలను ఆపేందుకు ప్రయత్నం చేయాలన్నారు. మహిళా సంఘాలు కూడా సమావేశాలు పెట్టి ఆలోచించాలని సూచించారు.ఇదిలా ఉండగా.. జంతు ప్రేమికురాలిగా, సామాజిక అంశాలపై స్పందించే వ్యక్తిగా గుర్తింపు పొందిన సినీ నటి రేణు దేశాయ్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఈసారి ఆమె ఏకంగా దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పునే సవాల్ చేస్తూ, వీధి కుక్కల హత్యలపై తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కుక్కలను వ్యతిరేకిస్తూ వాటిని చంపాలని చూస్తున్న వారికి 'పిచ్చి పట్టింది' అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. వీధి కుక్కల విషయంలో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై రేణు దేశాయ్ కఠినంగా స్పందించారు. 'మొత్తం న్యాయం అనేది ఒక జోక్ అయిపోయింది. దానికి నేనే సాక్ష్యం' అంటూ ఆమె తీవ్రమైన విమర్శలు చేశారు. ఈ తీర్పు ఇచ్చిన జడ్జికి కుక్కల మీద ఏదైనా వ్యక్తిగత ద్వేషం ఉండి ఉండవచ్చని, ఇది మానవత్వంతో ఇచ్చిన తీర్పు కాదని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. ఈ అంశంపై తాజాగా వీహెచ్ స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

# డిటిఓలో రోడ్డు భద్రతా కార్యక్రమం.

## - పాల్గొన్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్.





**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్**

: జిల్లా కేంద్రంలోని డిటిఓ కార్యాలయంలో బుధవారం రోడ్డు భద్రతా కార్యక్రమం నిర్వహించారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని, తద్వారా ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. అనంతరం రోడ్డు భద్రతల పై రూపొందించడం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి, నుడా ఛైర్మన్ కేశ వేణు, రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు కమీషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఆర్టిఎ సభ్యుడు రాజా నరేంధర్ గౌడ్, డిటిఒ జె. ఉమా మహేశ్వర రావు, ఎంవిఐ బి. కిరణ్ కుమార్, కె. శృతి, ఎఓ ప్రహ్లాద్ రావు, సిబ్బంది మరియు డ్రైవర్లు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# అలంపూర్ ఎమ్మెల్యేపై దాడి గర్హనీయం



ఎంపి మల్లు రవి తక్షనం క్షమాపణలు చెప్పాలి
మాజీమంత్రులు హరీష్ రావు,కెటిఆర్‌ల డిమాండ్

హైదరాబాద్,జనవరి21(ఆర్ఎన్ఎ): అలంపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే విజయుడిపై కాంగ్రెస్ సీనియర్ నేత, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి దాడిని మాజీ మంత్రులు హరీశ్‌రావు, కెటిఆర్‌లు తీవ్రంగా ఖండించారు. విజయుడిపై కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి దుర్భాషలాడుతూ చేయి చేసుకోవడం దారుణం, అప్రజాస్వామికమని వారు విమర్శించారు. ప్రజల చేత ఎన్నికయిన ప్రతినిధిపై దాడి అంటే ప్రజల తీర్పుపైనే దాడి అని స్పష్టం చేశారు. విజయుడిపై ఎంపీ మల్లు రవి దాడిని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. మల్లు రవి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేను
బెదిరించడం, దాడి చేయడమేనా ప్రజాపాలన అని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన మల్లు రవిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలంపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే విజయుడిపై కాంగ్రెస్ సీనియర్ నేత, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి దాడిని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన బహిరంగ దాడి అని పేర్కొన్నారు. ప్రతిపక్షాన్ని భయపెట్టేందుకు, గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ నేతలు దిగజారిన రాజకీయానికి ఇది నిదర్శనమని తెలిపారు. ప్రజలతో ఎన్నికైన ఎమ్మెల్యేను అవమానిస్తూ, శారీరక దాడికి దిగడం కాంగ్రెస్ సంస్కృతి ఎంత దిగజారిందో అర్థమవుతుందని కేటీఆర్ మండిపడ్డారు. చట్టం, రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలపై కాంగ్రెస్‌కు గౌరవం లేదని ఈ ఘటన మరోమారు స్పష్టం చేస్తోందన్నారు. ఈ దాడిని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ఎంపీ మల్లు రవి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిపక్షాన్ని బెదిరింపులతో కాదు, ప్రజల తీర్పుతోనే ఎదుర్కోవాలని సూచించారు. బీఆర్ఎస్ నాయకులపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో గట్టిగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం పైపాడ్ గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణానికి ఎంపీ మల్లు రవి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌తో పాటు బీఆర్ఎస్ అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు హాజరయ్యారు. భూమిపూజ కార్యక్రమంలో మొదట ఎంపీ కొబ్బరికాయలు కొట్టగా తర్వాత ఎమ్మెల్యే పనులు ప్రారంభించే ప్రయత్నం చేశారు. అదే సమయంలో అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొబ్బరికాయ కొట్టేందుకు ముందుకురావడంతో ప్రొటోకాల్ లేని వ్యక్తులతో ఎలా కొట్టిస్తారని ఎంపీని, ఎమ్మెల్యే ప్రశ్నించారు. దీంతో రెచ్చిపోయిన మల్లు రవి 'ఎవడ్రా నువ్వు' అంటూ ఆగ్రహంతో ఊగిపోయారు. ఎమ్మెల్యే విజయుడును తోసేయడంతో పాటు అక్కడున్న వారితోనూ దురుసుగా ప్రవర్తించారు. దీంతో పోలీసులు ఎంపీని అదుపు చేశారు. సీనియర్ ఎంపీ రవి ఎమ్మెల్యేతో అమర్యాదగా మాట్లాడటాన్ని నియోజకవర్గ ప్రజలు తప్పుపడుతున్నారు. ఎంపీగా గెలిచినప్పటి నుంచి నడిగడ్డలో గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తూ అలజడి రేపుతున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. గతంలోనూ ఇదే ఎంపీ గద్వాల నియోజకవర్గ ప్రజాప్రతినిధితో అమర్యాదగా మాట్లాడి, ఒకరిపై ఒకరు చేయి చేసుకోవడం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది

--------

# మున్సిపల్ ఎనికలకు మేం సిద్ధం



హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే జిల్లాలు ఎత్తివేయటం ఖాయమని కేటీఆర్ హెచ్చరించారు. స్థానిక సమస్యల ఆధారంగానే మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేస్తారని.. ఫార్ములా ఈ, ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు ఆధారాలు చూపలేకపోయారని అన్నారు. ఫార్ములా ఈ కేసులో దోషులుగా చెప్తోన్న గ్రీన్ కోతో దావోస్‌లో రేవంత్ చర్చలు జరుపుతున్నారని అన్నారు . మున్సిపల్ ఎన్నికల్లో కేసీఆర్, నేను ప్రచారం చేసేదేమీ ఉండదని.. సర్పంచ్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రచారం చేసినా కాంగ్రెస్ సాధించింది ఏమీ లేదని అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికల్లో 40 శాతం సర్పంచులను గెలిచామని.. మున్సిపల్ ఎన్నికల్లో కూడా మెజారిటీ సీట్లు గెలుస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత జీహెచ్ఎంసీ ఎన్నికలు జరుగుతాయి. జిల్లా పరిషత్ ఎన్నికలు పెట్టే అలోచనలో ప్రభుత్వం లేదు. జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత అసెంబ్లీ ఎన్నికలేనన్నారు. మున్సిపల్ ఎన్నికలకు అన్ని రకాల ఏర్పాట్లు చేసుకున్నామని.. శివరాత్రి లోపలే మున్సిపల్ ఎన్నికలు ముగిస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. బస్తీబాట కార్యక్రమంతో క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుంటున్నాం. పదేళ్లలో మేము చేసినవి.. కాంగ్రెస్ రెండేళ్లుగా చేయనివి గుర్తు చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు. సర్వేలు, అభ్యర్థి బలాలు ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు. ఎన్నికల్లో జనసేన సహా ఎవరైనా పోటీ చేయొచ్చు. క్షేత్రస్థాయిలో బలముంటే తప్ప.. స్థానిక ఎన్నికల్లో గెలవటం ఈజీ కాదు. జిల్లాలను ఎత్తేసే ప్రయత్నం జరుగుతుంది. జనగాం, నారాయణ పేట, వనపర్తి, సిద్దిపేట, సిరిసిల్ల, నిర్మల్, మంచిర్యాల జిల్లాలను ఎత్తేస్తారనే ఆందోళన ఉంది .జిల్లాలు ఉండాలా.. పోవాలా..? అనేది మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలే నిర్ణయిస్తారు. బొగ్గు కుంభకోణంపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా..? రేవంత్ రెడ్డి చేస్తోన్న తుగ్గగ్ పనులతో జంట నగరాల అస్థిత్వం దెబ్బ తింటుంది . సినిమా టిక్కెట్లు పెంచేది లేదని యూ టర్న్ తీసుకున్నారు. మున్సిపాలిటీల వారీగా బీఆర్ఎస్ ఇంచార్జ్‌లు నియమిస్తున్నాం. మున్సిపల్ ఎన్నికల కోసం ప్రతీ ఉమ్మడి జిల్లాకు ఇంచార్జ్ నియమించామని.. 8 ఉమ్మడి జిల్లాల సన్నాహక సమావేశాలు పూర్తి చేశామని పేర్కొన్నారు. జిల్లాల తొలగిస్తారని ప్రచారం జరుగుతుంది. దీనితో చాలా చోట్ల ప్రజల్లో ఆందోళన ఉన్నదని కేటీఆర్ అన్నారు. కొత్త జిల్లాలు చేసిన పట్టణాల్లో జిల్లాలు ఎత్తేసారు అనే భావనలో ఉన్నారు. ప్రజలు అంతా కూడా ఆందోళనలో ఉన్నారు. జిల్లాల అంశాన్ని ప్రధాన అస్త్రంగా మున్సిపల్ ఎన్నికలలో ప్రచారం చేస్తామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికల కో ఆర్డినేటర్లను పెడుతున్నాం.స్థానిక నాయకులు ఎవరికి టికెట్ ఇవ్వాలని డిసైడ్ చేస్తారు.ఎన్నికలు లేని నాయకులు,
ఎమ్మెల్యేలను మున్సిపల్ ఎన్నికల దగ్గర ఇంచార్జ్ లుగా నియమిస్తాం.లోకల్ ఎన్నికలు కాబట్టి లోకల్ వాళ్లే ప్రచారం చేస్తారు.స్థానికత ఆధారంగా ప్రచారం నిర్వహించనున్నట్టు కేటీఆర్ వెల్లడించారు.స్థానిక సమస్యలను ఎజెండాగా ముందుకు తీసుకొని ముందుకు వెళ్తాం. ముఖ్యమంత్రి హార్వర్డ్ వెళ్లి మంచిగా తిరిగి వస్తారు అనుకుంటున్నా. పఠాన్ చెరువు ఎమ్మెల్యే కూడా మా బీఆర్ఎస్ పార్టీనే గెలిపించాలి అంటున్నారు. మేము కూడా అదే అంటున్నామని కేటీఆర్ స్పష్టం చేశారు.పార్టీ మారిన తర్వాత ఆయా నియోజకవర్గాలలో వారికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాటం చేస్తున్నారు.సింగరేణిపై మంత్రులు మాట్లాడడం లేదు. సింగరేణిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.ఒక్క వైపు ఫార్ములా ఈ అంటాడు. అందులో ప్రూవ్ చెయ్యి.ఇక్కడ ఫార్ములా ఈపై విచారణ అంటాడు. అక్కడ దావోస్‌లో గ్రీన్ కోతో చర్చలు జరుపుతున్నారు.
ఒక్క దగ్గర మంచోళ్ళు అవుతారు. మరో దగ్గర చెడ్డోళ్లు అవుతారు ఎలా..? హైద్రాబాద్ కార్పొరేషన్ ఒక్కటే ఉండే మేమేం మార్చలేదు. రేవంత్ రెడ్డి జవాబు చెప్పాలి. రేవంత్ రెడ్డి తుగ్లక్, సమాధానం చెప్పే వరకు ఆయన వెంబడి పడుతాం అన్నారు. రేవంత్‌లో రాము ఉన్నాడు.. రెమో ఉన్నాడని కేటీఆర్ అన్నారు. ఉదాహరణకు సినిమా టికెట్లు పెంచం అంటాడు , మరోవైపు సినిమా టికెట్లు పెంచుతూ జీవో ఇస్తారు. సర్వాయి పాపన్న పేరు మీద జనగామ జిల్లా చేస్తాం అన్నారు కానీ ఇప్పుడు మళ్ళీ అదే జిల్లాను తొలగిస్తాం అన్నారు. అందుకే ఆయన రాము రెమో అని అన్నానని చెప్పుకొచ్చారు కేటీఆర్.

# రాముడి పేరు చెప్పకుండా ఎన్నికల్లో నిలబడగలరా

నిజామాబాద్: శ్రీరాముడి పేరు చెప్పకుండా ఎన్నికల్లో నిలబడే దమ్ము బీజేపీకి ఉందా అని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని.. కాంగ్రెస్ తోనే నిజామాబాద్ అభివృద్ధి సాధ్యమని అన్నారు బుధవారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ బీజేపీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ నాయకుల తప్పిదాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయని.. వాటిపై నోటీసులు ఇస్తే బాధ ఎందుకని అన్నారు.సింగరేణి విషయంలో పస లేని ఆరోపణలు చేస్తున్నారని..
సింగరేణి కాంట్రాక్టులు బీఆర్ఎస్ హయాంలో జరిగినవి అని అన్నారు. ఆరోపణలపై ఆధారాలు ఉంటే చర్చకు సిద్ధంగా ఉన్నామని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో 20 శాతం ఎక్సెస్ టెండర్లు జరిగాయని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినాక అన్ని శాఖలను ప్రక్షాళన చేశామని.. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో జరిగిన లోపాలను సరిదిద్దుతున్నామని అన్నారు. కేటిఆర్, హరీష్ రావులు బట్ట గాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తున్నారని.. ఎన్నికల లబ్ధికోసం నోటీసులు ఇస్తున్నారనేది సమంజసం కాదని అన్నారు.ఫోన్ ట్యాపింగ్ అనేది అత్యంత నేరం..అలాంటి నేరం బీఆర్ఎస్ నాయకులు చేసారని.. సినీ నిర్మాత తారలు,స్వంత పార్టీ ఎమ్మెలేల ఫోన్ లు కూడా ట్యాప్ చేసారని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. సిట్ విచారణలో ఐ
రాజకీయ కక్ష కోణం ఎక్కడా లేదని.. నిజంగా తప్పు చేయకుంటే వివరణ ఇచ్చే ప్రయత్నం చేయాలని అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్
ఇచ్చిన సింగరేణి కాంట్రాక్టులు, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన టెండర్లపై చర్చకు రావాలని
అన్నారు మహేష్ కుమార్ గౌడ్. సిఎం బంధువు సృజన్ రెడ్డిపై ఆరోపణలు చేసి దెబ్బ తీయాలనే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

# ఐరోపా దేశాల తీరుపై ట్రంప్ అసహనం

దావోస్: ఐరోపా దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఐరోపా కూటమి సరైన దిశలో వెళ్లడం లేదని విమర్శించారు. పెద్దఎత్తున వచ్చే వలసలపై ఇక్కడ నియంత్రణ లేదన్నారు. స్విట్జర్లాండ్ లోని దావోస్ వేదికగా జరుగుతున్న 'ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొని ప్రసంగించిన ఆయన.. తన పాలనలో అమెరికా అభివృద్ధి పథంలో అద్భుతంగా దూసుకెళ్తుందన్నారు. దేశంలో ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేశామని, ప్రపంచ ఆర్థిక ఇంజిన్‌గా అమెరికా నిలుస్తోందన్నారు. ఈ సదస్సుకు హాజరైన ఎంతో మంది మిత్రులు, కొందరు శత్రువులకు శుభాకాంక్షలు. నన్ను ఎన్నుకున్నందుకు అమెరికా ప్రజలు సంతోషంగా ఉన్నారు. రెండేళ్ల క్రితం మాది నిర్జీవ ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఇప్పుడు మళ్లీ సజీవంగా మారింది. ఐరోపాలో కొన్ని ప్రాంతాలకు ఇంకా గుర్తింపు లేదు. ఈ ఖండం అంటే నాకు చాలా ఇష్టం. కానీ, అది సరైన దిశలో వెళ్లడం లేదు. గతంలో జరిగిన నష్టాలను పునరుద్ధరించుకునేందుకు విదేశాలపై సుంకాలు పెంచుతున్నాం. ఇప్పటికే చాలా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నాం అని వివరించారు. అమెరికా వృద్ధిపథంలో దూసుకెళ్తోంది. ఎంతో కాలం వెనెజువెలా కూడా అద్భుతంగా ఉండేది. కానీ, సొంత విధానాలతో వాళ్లకు వాళ్లే నాశనం చేసుకున్నారు. దాడి తర్వాత మాతో డీల్ కుదుర్చుకున్నారు. విండ్‌మిల్స్‌ను తయారు చేసి ఐరోపాకు అమ్ముతున్న చైనా భారీగా లాభాలు పొందుతోంది. పక్షులకు హాని కలిగించే, ప్రకృతిని నాశనం చేసే వాటిని తెలివితక్కువ వారే కొంటారు. ఎనర్జీతో నగదు సంపాదించుకోవాలి కానీ కోల్పోకూడదు అని ట్రంప్ హితవు పలికారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సామ్రాజ్యవాద ధోరణిని కొనసాగిస్తున్నారు. ఇటీవలే వెనిజువెలా అధ్యక్షుడిని కిడ్నాప్ చేసి.. అక్కడి ప్రభుత్వాన్ని తన గుప్పిట్లోకి తెచ్చుకున్న ట్రంప్.. ఈసారి దావోస్ సదస్సులో గ్రీన్‌లాండ్‌ను హస్తగతం చేసుకుంటామని తేల్చి చెప్పారు. ప్రపంచ నేతల ముందే తాము మంచుముక్కను మాత్రమే అడుగుతున్నామని, అది కూడా గ్రీన్‌లాండ్‌కు రక్షణకోసమేనని ఆయన అన్నారు. అంతేకాదు ప్రపంచ ఆర్థిక సదస్సు సాక్షిగా 'భారత్, పాకిస్థాన్ యుద్ధాన్ని నేనే ఆపాను' అని ట్రంప్ పాత పాటే మళ్లీ పాడారు.
ఈ ప్రపంచంలో గ్రీన్‌లాండ్‌ను సురక్షింతంగా చూసుకోగల దేశం అమెరికా మాత్రమే. వ్యూహాత్మక స్థావరమైన ఈ దేశాన్ని మేము కొనేందుకు సిద్దంగా ఉన్నాం. మా ప్రతిపాదనకు అవును, కాదు అని ఎంతమంది చెబుతారు. ఏదిఏమైనా అమెరికా మాత్రం గ్రీన్‌లాండ్‌ను వదులుకోదు. ఇక నాటోకు మేము చాలా నిధులు ఇస్తున్నాం. కానీ, బదులుగా మెరికాకు ఏమాత్రం లబ్ది చేకూరడం లేదు. యూరప్ సరైన మార్గంలో వెళ్లడం లేదు. కానీ, యూరప్ సంరక్షణకు అమెరికా ఎల్లప్పుడూ ప్రాధాన్యమిస్తుంది. అయితే.. వామపక్ష విధానాల కారణంగా యూరప్ శక్తిసామర్థ్యాలు దారుణంగా తగ్గిపోయాయి. గ్రీన్ ఎనర్జీ, భారీగా వలసలు.. ఆ ప్రాంతాన్ని ఘోరంగా దెబ్బతీశాయి' అని ట్రంప్ వెల్లడించారు.

# తెలంగాణలో క్లీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడి

హైదరాబాద్: క్లీన్ ఎనర్జీ రంగంలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. రూ.6 వేల కోట్ల పెట్టుబడితో స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ (ఎస్ఎంఆర్) ఆధారిత విద్యుత్ ప్రాజెక్ట్ అభివృద్ధికి స్లోవాకియాకు చెందిన న్యూక్లర్ ప్రొడక్ట్స్ సంస్థ ముందుకు వచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆ సంస్థ ఎక్స్ ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ (ఈఓఐ) సమర్పించింది. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక-2026 సమావేశాల సందర్భంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సంస్థ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐక్యూ క్యాపిటల్ గ్రూప్ ఛైర్మన్ డా. జాన్ బాబిక్, గ్రూప్ సీఈఓ , డైరెక్టర్ అనిల్ కుమార్ బావిసెట్టి, గ్రీన్ హౌస్ ఎన్విరో సీఈఓ , డైరెక్టర్ మొలుగు శ్రీపాల్ రెడ్డి, స్లోవాక్ రిపబ్లిక్ కాన్సుల్ మాటుస్ జెమెస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందన్నారు. 2047 నాటికి నెట్ జీరో అభివృద్ధి లక్ష్యాన్ని సాధించడంలో సుస్థిర అభివృద్ధే తెలంగాణకు ప్రధానమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్లోవాకియాకు చెందిన ఐక్యూ క్యాపిటల్ , భారత్‌కు చెందిన గ్రీన్ హౌస్ ఎన్విరో సంయుక్త భాగస్వామ్యంలో న్యూక్లర్ ప్రొడక్ట్స్ సంస్థ ఏర్పడిందని.. గరిష్ఠంగా 300 మెగావాట్ల సామర్థ్యంతో తెలంగాణ లో కొత్త విద్యుత్ ప్రాజెక్ట్ ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తోందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం పెట్టుబడి విలువ 600 మిలియన్ యూరోలు అంటే సుమారు రూ.6,000 కోట్లు అని వెల్లడించారు.

# గణతంత్ర దినోత్సవ వేళ ఉగ్రదాడులకు ప్లాన్

## హెచ్చరించిన నిఘా వర్గాలు

న్యూఢిల్లీ: గణతంత్ర దినోత్సవాన్ని లక్ష్యంగా చేసుకుని భారత్‌లో ఉగ్రదాడులు జరిగే అవకాశాలున్నాయని నిఘా వర్గాల తాజా సమాచారం. ఈ సమాచారంతో ఢిల్లీలో భద్రతా బలగాలు బుధవారంనాడు అప్రమత్తమయ్యాయి. పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ ఈ ఉగ్రదాడులకు సహకరించనున్నట్టు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. జనవరి 26న దేశంలోని పలు ప్రాంతాల్లో జరిపే ఈ దాడులకు '26-26' అనే కోడ్ నేమ్ పెట్టినట్టు తెలిపాయి. దేశంలోని పలు ఆలయాలు, నగరాలతో పాటు అయోధ్యలోని రామాలయం, జమ్మూలోని రఘునాథ్ ఆలయం ఉగ్రవాదుల టా÷-గ్గ÷ట్‌లో ఉన్నట్టు భద్రతా బలగాలు తెలిపాయి. పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్, పంజాబ్ బేస్డ్ గ్యాంగ్‌స్టర్లతో ఐఎస్ఐ ఈ ఉగ్రదాడులకు ఎ÷-లాన్ చేస్తున్నట్టు పేర్కొన్నాయి. గత నవంబర్‌లో ఎర్రకోట వెలుపల జరిగిన కారుబాంబు పేలుడు ఘటన వెనుక జైషే మహ్మద్ ఉంది. కాగా, నిఘా వర్గాల సమాచారంతో అప్రమత్తమైన అధికారులు జమ్మూకశ్మీర్, ఢిల్లీ, పంజాబ్ వంటి కీలక ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేశారు. అనుమానితుల పోస్టర్లను ఢిల్లీలో పలు చోట్ల ఏర్పాటు చేశారు. ప్రధానంగా బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాల్లో వీటిని ఉంచారు.గత ఏడాది ఏప్రిల్‌లో లష్కరే తొయిబా ఉగ్రసంస్థ పహల్గాంలో జరిపిన ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. గత వారం లష్కరే సంస్థ జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదానికి కట్టుబడి ఉన్నామని బహిరంగంగా ప్రకటించింది. హిందువులకు వ్యతిరేకంగా లష్కరే కమాండర్ విద్వేషపూరిత ప్రసంగం చేశాడు. హిందువుల కుత్తుకలు కోసినప్పుడే 'ఫ్రీడం' సాధ్యమని పీఓకేలో జరిగిన ఒక కార్యక్రమంలో అబూ మూసా కశ్మీరీ చేసిన ప్రసంగం వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. పహల్గాం ఉగ్రదాడికి ముందు కూడా కశ్మీరీ ఇలాంటి వ్యాఖ్యలే చేశాడు. దీంతో భారత్‌పై దాడులకు మరింత భారీ కుట్ర చేసే అవకాశాలు ఉండవచ్చని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి.

# ఒకేరోజు ముగ్గురు రైతుల ఆత్మహత్య

**తెలంగాణ దుర్భర పరిస్థితులకు నిదర్శనం**

**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్**

**రైతులకు 25 లక్షల చొప్పన ఎక్స్‌గ్రేషియా డిమాండ్**

హైదరాబాద్: తెలంగాణలో ఒకే రోజు ముగ్గురు అన్నదాతలు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత ఆందోళనకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సమైక్యరాష్ట్రంనాటి సంక్షోభ పరిస్థితులు తెలంగాణవ్యాప్తంగా నెలకొని ఉన్నాయనడానికి వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ఈ ఘటనలే నిదర్శనమని అన్నారు. ఆదిలాబాద్, మెదక్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ముగ్గురు రైతుల నిండు ప్రాణాలను పొట్టన పెట్టుకున్న పాపం ముమ్మాటికీ ఈ చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే అని మండిపడ్డారు. భూపాలపల్లిలో కోడెల సదానందం, మెదక్ లో దేవ్ సోత్
సర్వేశ్, ఆదిలాబాద్ లో జాదవ్ అంకుష్ కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ ముగ్గురు రైతుల ఆత్మహత్యలకు అప్పులే ప్రధాన కారణం కావడం, రేవంత్ సర్కారు మోసాలను, అబద్ధపు హామీల పేరిట చేసిన తీరని ద్రోహాన్ని అడుగడుగునా ఎత్తిచూపుతోందని అన్నారు. రుణమాఫీ పేరిట చేసిన నయవంచనకు తోడు, పెట్టుబడి సాయానికి పాతరేయడం, చివరికి యూరియాను కూడా ఎగ్గొట్టి దిగుబడిని దెబ్బతీయడంతో కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అన్నదాత పరిస్థితి అనాథలా మారిందని అన్నారు. కేవలం రెండేళ్ల కాలంలోనే దాదాపు 900 మంది రైతులు గుండెపగిలి బలవన్మరణాలకు పాల్పడినా ఈ సన్నాసి సర్కారుకు ఇప్పటికీ సోయి రాలేదని కేటీఆర్ మండిపడ్డారు. పదేళ్లు ధైర్యంగా బతికిన రైతు కుటుంబాల్లో ఇవాళ మోగుతున్న ఈ మరణమృదంగానికి రేవంత్ సర్కారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అన్నదాతలారా.. దయచేసి ధైర్యం కోల్పోకండి. మరో మూడేళ్లు ఓపిక పట్టండని సూచించారు. ఈ వ్యవసాయ వ్యతిరేక కాంగ్రెస్ పార్టీని, రైతు ద్రోహి రేవంత్ ను గద్దెదించుదామని.. మన తెలంగాణలో వ్యవసాయరంగానికి మళ్లీ మంచిరోజులు తెచ్చుకుందామని అన్నారు. వివరాల్లోకి వెళితే.. అప్పుల బాధతో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషాద ఘటనలు జయశంకర్ భూపాలపల్లి, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో చోటుచేసుకున్నాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామానికి చెందిన కోడెల సదానందం (42) పోతులవాయి శివారులో తనకున్న 4 ఎకరాల్లో పత్తి పంట సాగుచేశాడు. పెట్టుబడుల కోసం తెచ్చిన రూ.2 లక్షలకుపైగా అప్పు అలాగే ఉండిపోయింది. అప్పులు తీర్చేమార్గం లేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి ఇం ట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడికి భార్య రమ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు కాటారం ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం బతుకమ్మతండాకు చెందిన రైతు దేవ్‌సోత్ సర్వేశ్ (57) తనకున్న ఎకరం ఐదు గుంటల పొలంలో బోరు వేశాడు. ఇల్లు కట్టి, ఇద్దరు కుమారుల పెండ్లి చేయడానికి రూ.8 లక్షల వరకు అప్పు చేశాడు. అప్పులు ఎక్కువయ్యే సరికి వాటిని ఎలా తీర్చాలో తెలియక మానసికంగా కుంగిపోయాడు. ఈ క్రమంలో ఈనెల 11న పెద్దకొడుకు అనిల్‌కు ఫోన్‌చేసి గడ్డిమందు తాగినట్టు చెప్పాడు. వెంటనే నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానకు, అక్కడ నుంచి హైదరాబాద్‌లోని గాం ధీ దవాఖానలో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆదిలాబాద్ జిల్లా బేల మండలం పి ట్‌గావ్ గ్రామానికి చెందిన రైతు జాదవ్ అంకుష్ (33) తనకున్న మూడెకరాల్లో పత్తి, కంది సాగు చేశాడు. ఇందుకోసం అప్పులు తీసుకున్నాడు. అప్పులు ఎలా తీర్చాలో తెలియక మానసిక వేదనకు గు రైన అంకుష్ ఈనెల 18న పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఆదిలాబాద్‌లోని రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి మంగళవారం మధ్యాహ్నం మృతి చెందాడు.

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

# వయో వృద్ధుల కోసం "డే కేర్ సెంటర్".

## - ప్రారంభోత్సవం చేసిన ప్రభుత్వ సలహాదారు, కలెక్టర్.





**జవేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి 21**

: వయో వృద్ధుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ దేశంలోనే మరెక్కడా లేనివిధంగా తెలంగాణాలో తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణామ్ కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టిందని, ఇందులో భాగంగా ఆయా జిల్లాలలో వృద్ధుల కోసం డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తోందని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. నిజామాబాద్ నగరంలోని రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో వృద్ధుల కోసం నూతనంగా నెలకొల్పిన డేకేర్ సెంటర్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి బుధవారం లాంచనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో వృద్ధుల సంక్షేమం అత్యంత కీలకమని, వృద్ధులకు ఆరోగ్య సంరక్షణ, మానసిక ఆత్మస్థైర్యం పెంపొందించడం, గౌరవప్రదమైన జీవన విధానం కల్పించాలనే సదాశయంతో ప్రభుత్వం డే కేర్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. వార్ధక్య దశకు చేరుకున్న తల్లిదండ్రులను పిల్లలు నిర్లక్ష్యం చేయకుండా వారి పట్ల ప్రేమ, ఆప్యాయతలతో వ్యవహరించాలని హితవు పలికారు. ఈ విషయమై ప్రభుత్వం కూడా సానుకూల దృక్పథంతో పలు కీలక నిర్ణయాలను తీసుకుందని, తల్లిదండ్రుల ఆలనాపాలనను పట్టించుకోని ఉద్యోగుల జీతాల నుండి కొంత మొత్తాన్ని తల్లిదండ్రులకు చెల్లిస్తామని ఇటీవలే ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమం సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారని గుర్తు చేశారు. వృద్ధులకు ఆరోగ్య సేవలు అందించే వైద్యులు కూడా మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, అవసరం మేరకు వారికి ఔషధాలు ప్రిస్క్రైబ్ చేయాలని హితవు పలికారు. కాగా, రెడ్?క్రాస్ సొసైటీ ద్వారా తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న సేవలను ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ప్రశంసిస్తూ, తన కోటా నిధుల నుండి రూ. 15 లక్షల నిధులు మంజూరు చేశారు.

**కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ,**

వృద్ధులకు మానసిక ఆనందం, సామాజిక అనుబంధం పంచుతూ, అవసరమైన సేవలు అందించడం కోసం ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్ ను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, నిజామాబాద్ జిల్లాను ఆదర్శంగా నిలుపాలని అన్నారు. ఒంటరితనంతో బాధపడే వృద్ధులకు ఈ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ తోడ్పాటుతో రెడ్?క్రాస్ ద్వారా ఇలాంటి కార్యక్రమాలు మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా వృద్ధులకు నాణ్యతతో కూడిన బలవర్ధకమైన పౌష్టిక ఆహారం అందించాల్సిన అవసరం ఉంటుందన్నారు. సీనియర్ సిటిజన్లు తాము వృద్ధాప్యంలోకి చేరుకున్నామనే ఆలోచనను విడనాడి, ఆత్మవిశ్వాసంతో, ఆహ్లాదకరంగా జీవనం గడపాలని ఉద్బోధించారు. డే కేర్ సెంటర్ పై అంతస్తులో ఉన్నందున వృద్ధుల సౌకర్యార్ధం లిఫ్ట్ ను ఏర్పాటు చేయిస్తామని అన్నారు. డే కేర్ సెంటర్ లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, వయో వృద్ధులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, డి.సి.సి.బి మాజీ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా మహిళా సంక్షేమ అధికారిణి రసూల్ బీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి రాజశ్రీ, రెడ్?క్రాస్ జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్, కోశాధికారి కరిపే రవీందర్, కార్యదర్శి గోక అరుణ్ బాబు, బోధన్ డివిజన్ చైర్మన్ బసవేశ్వర రావు, ఎం.సి మెంబెర్స్ సూర్య నారాయణ, శ్రీనివాసులు, వెంకట కృష్ణ, హన్మంత్ రావు, వినియోగదారుల ఫోరమ్ అధ్యక్షులు రాజేశ్వర్, సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ ప్రతినిధులు భూమన్న, దయానంద్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకుడు పండరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్.



**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, జనవరి 21**

: జిల్లా కేంద్రంలోని అర్సపల్లి లో గల ఏ.వీ ఎంటర్ ప్రైజెస్ కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామినేషన్ సెంటర్ లో కొనసాగుతున్న జేఈఈ మెయిన్స్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. 175 మంది విద్యార్థులకు గాను ఉదయం సెషన్ పరీక్షకు 173 మంది, మధ్యాహ్నం సెషన్ పరీక్షకు 171 మంది హాజరయ్యారని కేంద్రం నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కాగా, సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? సరిపడా పోలీసు బందోబస్తు ఉందా అని పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, జెనరేటర్ ఇత్యాది వసతులు అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. కలెక్టర్ వెంట పరీక్ష కేంద్రం అబ్జర్వర్ శ్రీకాంత్, సెంటర్ ఇంచార్జి జావీద్, నార్త్ తహసీల్దార్ విజయ్ కాంత్ తదితరులు ఉన్నారు.

# ప్రైవేట్ ఇంటర్ జూనియర్ కళాశాలలపై చర్యలు చేపట్టాలి.

## పిడిఎస్ యూ నిజామాబాద్ నగర కమిటీ.




**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిజామాబాద్ నగరంలో ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ ఇంటర్ జూనియర్ కళాశాలలపై చర్యలు చేపట్టాలనీ పిడిఎస్ యూ నగర కమిటీ డిమాండ్ చేశారు. ఈ మేరకుబుధవారం జిల్లా ఇంటర్ విద్యా శాఖ అధికారి ( డీఐఈఓ) వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యూ నగర అధ్యక్ష కార్యదర్శులు సిర్రం పవన్ కుమార్, డి. సాయి కిరణ్ లు మాట్లాడుతూ, నిజామాబాద్ నగరంలో ఇంటర్ ప్రవేట్ కళాశాలలలో వచ్చే విద్యా సంవత్సరనికి వసంత పంచమి పేరుతో (2026– 27) కి సంబంధించిన అడ్మిషన్లను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్నారని, విద్యార్థులను వారి తల్లిదండ్రులను రాయితీల పేరుతో అడ్మిషన్స్ చేపడుతూ విద్యార్థులను మోసం చేస్తున్నారని అన్నారు. విచ్చల విడిగా లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని, ఫీజులను కట్టడి చేయడానికి ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇంటర్ లో మాస్ కాపీయింగ్ ను అరికట్టాలని, ఇంటర్ విద్యాశాఖ అధికారులు ముందస్తు అడ్మిషన్లను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ నాయకులు మనోజ్, వివేక్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# నగర సుందరీకరణే ధ్యేయం.

**ఇచ్చిన హామీలు విస్మరించిన కాంగ్రెస్ కు ఓట్లు అడిగే అర్హత లేదు.**

**ఎమ్మెల్యే ఫండ్ కింద ఒక్క పైసా ఇవ్వడం చేతకాని ప్రభుత్వం.**

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ ఆగ్రహం.**

**నగరంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ.**



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిపోయినప్పటికీ ఇచ్చిన హామీలు అమలు చేయాలేని కాంగ్రెస్ ప్రభుత్వం, మున్సిపల్ ఎన్నికల్లో ఎం మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నగరంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు తప్పా చేతలు లేవని, ప్రజలను హామీలతో మభ్యపెట్టి మోసం చేయడం వారి నైజం అన్నారు. ఇందుకు ఉదాహరణనే తాను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా గెలిచి రెండు ఏళ్ళు గడుస్తున్నప్పటికీ, తనకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే ఫండ్ కింద ఒక్క పైసా కూడా మంజూరు చేయని చేతకాని ప్రభుత్వం అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు మేయర్ పీఠం మాదే అని విజయం తమదే అని మాయమాటలు చెబుతూ, ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. ఈ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మూడు నుంచి ఐదు సీట్లు కూడా రావని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఇస్తానన్న 2,500 రూపాయలు ఎక్కడ అని అలాగే 2000 పెన్షన్ దారులకు 4000, 4000 పెన్షన్ దారులకు 6000 చేస్తామని గొప్పలు చెప్పిన రేవంత్ సర్కార్ ఇప్పుడు తమ దగ్గర ఖజానా లేదని చేతులు ఎత్తేయడం ఏంటని ప్రశ్నించారు. బిజెపి ఎక్కడ ఉందో అక్కడ అభివృద్ధి మరియు విశ్వాసం ఉంటుందని ప్రజల్లో ఒక నమ్మకం ఏర్పడిందన్నారు. రాబోయే ఇందూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కార్పొరేషన్ పై బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని అన్ని సర్వేల్లో చెబుతున్నాయని, మరి ముఖ్యంగా కాంగ్రెస్ చేపట్టిన సర్వేలో కూడా అదే వెలువడిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి మేయర్ అయ్యాక ఇప్పుడు చేపడుతున్న డివిజన్ కు కోటి రూపాయల అభివృద్ధి కాకుండా రెట్టింపు స్థాయిలో నిధులు మంజూరు చేస్తామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా ప్రజలు ఎదురుచూస్తున్న డ్రైనేజీ వ్యవస్థను కోటి రూపాయల ఫండ్ తోనే కాకుండా ఇతర నిధులతో శాశ్వత పరిష్కారం చూపుతామని భరోసానిచ్చారు. గత రెండు మూడు రోజులుగా పలు డివిజన్లలో పర్యటిస్తున్న తనకు ప్రజలు విశేషంగా మద్దతు తెలుపుతున్నారని కొనియాడారు. కాంగ్రెస్ అంటే ముస్లింలు, ముస్లింలు అంటే కాంగ్రెస్ పార్టీ అని రేవంత్ రెడ్డి అనడం తనకు హిందువుల పై ఉన్న అగౌరవాన్ని ప్రదర్శిస్తుందని, కావున రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు బిజెపికి అండగా నిలబడి, తమ అభ్యర్థులకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం టి యు ఎఫ్ ఐ డి సి లో మంజూరు చేసిన డివిజన్ కి కోటి రూపాయల అభివృద్ధి పనులలో భాగంగా నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు శ్రీ ధన్ పాల్ సూర్య నారాయణ బుధవారం 45 వ డివిజన్, 22 వ డివిజన్, 6 వ డివిజన్, 23 వ డివిజన్, 25 డివిజన్, 24 వ డివిజన్, 7 వ డివిజన్, 26 వ డివిజన్, 40 డివిజన్, 41వ డివిజన్, 42 వ డివిజన్, 47 డివిజన్ మరియు 48 డివిజన్ ప్రాంతాలలో భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆయా డివిజన్ లలో బీజేపీ నాయకులు, పబ్లిక్ హెల్త్ ఏఈ శంకర్ పాల్గొన్నారు.

# పాఠశాలల్లో టాయిలెట్స్ నిర్మాణం పనులు పూర్తి చేయాలి.

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.



**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి:**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణ పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులతో బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మరుగుదొడ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని వెంటనే సేకరించి, వారంలోగా వంద శాతం మార్కవుట్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మార్కవుట్ పూర్తయిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.


పాఠశాలలలో విద్యార్థులకు పరిశుభ్రమైన మౌలిక వసతులు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యతగా ఉందని, ఈ పనుల అమలులో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. పనుల నాణ్యత, గడువులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమీక్ష సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొని, తమ శాఖలకు సంబంధించిన పనుల పురోగతిని కలెక్టర్? కు వివరించారు. ఈ సందర్భంగా ప్రతి మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో టాయిలెట్ల నిర్మాణ పురోగతి, వినియోగం, నిర్వహణ తదితర అంశాలపై వివరాలను అధికారుల నుంచి సేకరించారు. ఎక్కడైనా టాయిలెట్ల నిర్మాణం పూర్తికాని పాఠశాలలు ఉంటే వెంటనే చర్యలు తీసుకొని పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు.

విద్యార్థులకు పరిశుభ్రమైన , సౌకర్యవంతమైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ఈ దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశం లో డిఆర్డిఓ, సురేందర్, డిఇఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుడి నిర్లక్ష్యంతో వృద్ధుడి మృతి.

**పేషెంట్ ఫైల్ మారడంతో వికటించిన వైద్యం.**

**కేసు నమోదు చేసిన పోలీసులు.**



**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి:**

వైద్యుని నిర్లక్ష్యంతో వృద్దుడు వైద్యం వికటించి మృతి చెందాడు. ఆస్పత్రికి వచ్చిన పేషెంట్ ఫైల్ మారడంతో, ఇతరులు వాడాల్సిన మందులు తాను వాడగా అవి వికటించి ఓ వృద్ధుడు మృత్యువాత పడ్డాడు. ఈ ఘటన కామారెడ్డి పట్టణంలో చోటు చేసుకోగా, బాధితుల పిర్యాదు మేరకు ఆస్పత్రి వైద్యుడు, సిబ్బందిపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.సీఐ కథనం ప్రకారం.. దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామానికి చెందిన బాలరాజు (70) మూడేళ్ళుగా కిడ్నీ ఫెయిలై నరాల బలహీనత, బీపీ సమస్యలతో బాధపడుతున్నాడు. అప్పటినుంచి రెగ్యులర్ గా కామారెడ్డి పట్టణంలోని గీరెడ్డి రవీందర్ రెడ్డి హాస్పిటల్లో చికిత్స తీసుకుంటున్నాడు. ఎప్పటిలాగే ఈనెల 17న ఆస్పత్రికి వచ్చిన బాలరాజు తన ఫైల్ తీసుకుని ఓపీ చూస్తున్న డా. నవీన్ వద్దకు వెళ్లగా ఆయన డా.రవీందర్ రెడ్డి దగ్గరికి తీసుకుని వెళ్లగా ఆయన మందులు రాసివ్వడంతో వాటిని తీసుకుని ఇంటికెళ్లాడు. అప్పటి నుంచి బాలరాజు ఆరోగ్యం క్షీణిస్తూ వస్తోంది.

దీంతో మంగళవారం దోమకొండ ప్రభుత్వ ఆస్పత్రికి, అక్కడినుంచి తిరిగి గీరెడ్డి ఆస్పత్రికి తీసుకువచ్చారు. బాలరాజు ఫైల్ చూసిన వైద్యులు పొరపాటున ఫైల్ మారిందని, ఈ మందులు బాలరాజు వాడాల్సినవి కావని, షుగర్ లెవల్ పూర్తిగా తగ్గిందని మారిపోయిన ఫైల్ను తిరిగి ఇచ్చారు. అయితే మందులు తీసుకుని ఇంటికి వెళ్లి వేసుకున్న తర్వాత రాత్రి 11:30 గంటలకు బాలరాజు ఆరోగ్యం క్షీణించింది. దీంతో ఆయనను వెంటనే జిల్లా ఆస్పత్రికి తీసుకువచ్చి అడ్మిట్ చేయించారు. రాత్రి ఒంటి గంటకు బాలరాజు చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. దాంతో ఫైల్ మార్చి వృద్ధుని మృతికి కారణమైన ఆస్పత్రి వైద్యుడు, సిబ్బందిపై పట్టణ పోలీస్ స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు వైద్యులు రవీందర్ రెడ్డి, నవీన్, రిషప్షనిస్ట్ రక్షితపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

# అత్యాచారం నిందితుడికి జీవితఖైదు.



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

శరీరక ఎదుగుదలలేని ఒక మహిళపై అత్యాచారం చేసిన కేసులో ముద్దాయి నక్క రాజేశ్వర్ కు జీవితఖైదు విదిస్తూ నిజామాబాద్ నాల్గవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి దారావత్ దుర్గా ప్రసాద్ బుధవారం తీర్పు చెప్పారు. కోర్టు వెలువరించిన నలభై ఎనిమిది పేజీల తీర్పులోని వివరాలు. ధర్పల్లి మండలం రామడుగు గ్రామానికి చెందిన నక్క రాజేశ్వర్ అదే గ్రామ నివాసురాలైన శరీరక ఎదుగుదలలేని మరుగుజ్జు మహిళ... శ్రీసాయి ఆర్డర్ డాబాలో కూలిగా పనిచేసేవారు. ఆమె అమ్మానాన్నా మరణించడంతో ఒంటరిగానే నివసించేది. బతుకుతెరువు కోసం శ్రీసాయి డాబాలో పనిచేస్తు జీవనం కొనసాగించేది. రాజేశ్వర్ ఆమెతో కలిసి డాబాలో తయారు అయిన గుడాలు, ఉడకబెట్టిన కోడిగుడ్లు, ఫ్రైచేసిన చేపలు గ్రామం లోని ఈతచెట్లతాళ్ళలో అమ్ముతు ఉండేవారు. ఈ నేపథ్యంలో అతను ఆమెతో సన్నిహతం పెంచుకుని, ప్రేమిస్తున్నానని నమ్మించి ఆమె ఉంటున్న గుడిసెలోకి వెళ్లి బలవంతంగా అత్యాచారం చేసేవాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించేవాడు. ఆమె గర్భం దాల్చడంతో పెళ్ళికి బలవంతం చేయసాగింది. అతను పెళ్ళికి నిరాకరిస్తూ ఆమెను నిరాదారణకు గురిచేసేవాడు. కోర్టు నేర న్యాయ విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసి, పదిహేను ధ్రువీకరించుకున్న పత్రాలు అధ్యయనం చేసి, ప్రాసిక్యూషన్, ముద్దాయి తరపున న్యాయవాది వాదనలు విని బాధిత మహిళతో సహజీవనం చేస్తూ అత్యాచారం చేసిన నేరం రుజువు అయినట్లు నిర్ధారిస్తూ జీవిత కారాగార శిక్షతో పాటు పది వేల రూపాయల జరిమానా విధించారు. నిజాయితీ లేకుండా మోస పూరితంగా వ్యవహరించినందుకుగాను భారత శిక్షస్మృతి సెక్షన్ 417 ప్రకారం సంవత్సరం జైలుశిక్షతో పాటు వేయి రూపాయల జరిమానా విధించారు. పోలీసుల తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బంటు వసంత్ ప్రాసిక్యూషన్ నిర్వహించారు.